ప్రజాశక్తి
మంగళవారం 16 ఏప్రిల్ 2024 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

దండా.. ధనమూ.. అంతా వారే..!

ప్రచారంలో లక్షలు కుమ్మరిస్తున్న టిడిపి - వైసిపి అభ్యర్థులు

రాజకీయాలు రోజు రోజుకు వింతగా విచిత్రంగా మారుతున్నాయి.. ఒకప్పుడు గ్రామాల్లో నేతలు తాము నమ్ముకున్న పార్టీకి కట్టుబడి ఉండే పరిస్థితి. మారాలను కుంటే ఆ ప్రాంత నేత పార్టీ మారితే ఆయనతోపాటు కొందరు కార్యకర్తలు వెళ్లి పార్టీలో చేరే పరిస్థితులుండేవి. నేడు ఏ నేత, ఏ కార్యకర్త ఏ పార్టీలో ఉంటారో అర్థం కావడం లేదు. గతంలో ప్రచారంలో బాగంగా గ్రామాలు, పట్టణాల్లోని ప్రాంతాల్లో అభ్యర్థి పర్యటిస్తే అక్కడ పూలు, భోజనాలు, బాణసంచా అంతా హంగామా అక్కడ నేతలు ఖర్చుచేసే పరిస్థితులుండేవి. నేడు పూర్తిగా పరిస్థితి మారిపోయింది. పూలదండ నుంచి, బాణసంచా, భోజనాలు, మంచినీరుకు సైతం అభ్యర్థి ఖర్చుచేయాల్సి వస్తుంది. ఒక ప్రాంతంలో ప్రచారం సభల కోసం రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షలు ఖర్చుచేస్తున్నారు. దీనిని చూస్తున్న జనం నోళ్లు వెళ్లబెడుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. సామాన్య, మధ్య తరగతి వ్యక్తులు ఎన్నికలంటేనే భయపడిపోతున్నారు. ప్రజల కోసం పనిచేసే పార్టీలు పోటీ చేయడానికి ఆలోచన చేస్తున్నారు. లక్షల నుంచి కోట్లు ఖర్చులు పెడుతున్నారు. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. రియల్ ఎస్టేట్, బడా వ్యాపారులు, పెద్ద పారిశ్రామిక వేత్తలు వైసిపి, టిడిపిలో అభ్యర్థులుగా ఉన్నారు. ఎంపి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విదేశాల్లో వ్యాపారాలు చేస్తుండగా, వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి దేశవ్యాపితంగా అనేక వ్యాపారులు నిర్వహిస్తున్నారు. వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టినట్లు ఒక్కో అభ్యర్థి కోట్లు కుమ్మరిస్తున్నారు. రాష్ట్ర వ్యాపితంగా రాజకీయాలు వేడిగా ఉన్నాయి. నెల్లూరులోని పెద్దారెడ్ల రాజకీయం మరింత ఆసక్తిగా మారుతోంది. ప్రస్తుతం పోలింగ్‌కు రెండు నెలలు సమయం రావడంతో ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. సర్వేపల్లి నియోజవర్గంలో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ కండువా కప్పుకుంటున్నారు. సాయంత్రం వైసిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వద్ద వారిలో కొందరు వైసిపి కండువా కప్పుకుంటున్నారు. నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో పార్టీలో చేరుతున్న నేతలను , సాయంత్రానికి మళ్లీ ఆదాల ప్రబాకర్‌రెడ్డి శిబిరం మా పార్టీలో చేరారని ప్రచారం చేసుకుంటున్నారు. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో నేతలు పార్టీలో చేరే రోజులు పోయి. కార్యకర్తలు పార్టీలో చేరుతున్నట్లు విస్తృత ▶ 2లో

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్, కాంగ్రెస్ నెల్లూరు ఎంపి అభ్యర్థి కె. రాజు

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి..!

ఎన్నికల ప్రచారంలో సిపిఎం, కాంగ్రెస్ నాయకుల పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలో రాజకీయ సంక్షోభం నెల కొంటుందని, దీనిని నివారిం చేందుకు కాంగ్రెస్, వామపక్ష పార్టీలు అధికారంలోకి రావాల్సిన అవసరముందని సిపిఎం నగర నియోజవకర్గ అభ్యర్థి మూలం రమేష్, ఇండియా ఫోరమ్ తరపున పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ నెల్లూరు ఎంపి అభ్యర్థి కె రాజు పిలుపు నిచ్చారు. సోమవారం 15వ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ అపార్టుమెంట్, మసీదు సెంటర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచార చేపట్టారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రిస్టియన్ల, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయన్నారు. తాము అధికారంలోకి వస్తే బిఆర్ అంబేద్కర్ రంచించిన రాజ్యాం గాన్ని సైతం మార్చివేస్తామన్న విధంగా బిజెపి పాలన సాగిస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ తాము ▶ 2లో

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం : మే 13న జరిగే ఎన్నికల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరాచకాపు పాలనకు సర్వేపల్లి ప్రజలు చరమగీతం పాడాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని నిడిగుంట పాలెంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో కూటమి తిరుపతి ఎంపి అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. గజమాలతో ఘనంగా సత్కరిం చారు. భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో నిడిగుంటపాలెం జనసంద్రంగా మారిపోయింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గ్రామస్తులు, మహిళాలు అడుగడుగునా హారతి, పూల వర్షం నడుమ అపూర్వ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యేగా ఈసారి కాకాణిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని ▶ 2లో

ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఆనం ▶ 4లో

వామ్మో.. ఎండలు..! ▶ 3లో

మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి ▶ 8లో

నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికలకు జిలా వ్యాప్తంగా ఈనెల 18 నుంచి నామి నేషన్ల ప్రక్రియ ప్రారంభ వుతుందని, నామినేషన్ల స్వీకరణలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీడియా సెంట ర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజ కవర్గాలకు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాల యాలు, లోక్‌సభ నియోజ కవర్గానికి కలెక్టరేట్‌లోని ఆర్ఒ కార్యాలయంలో నామినేషన్లు స్వీక రిస్తారన్నారు. నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారులు ఫామ్ -1 నోటిఫి కేషన్‌ను ఈనెల 18న విడుదల చేస్తారన్నారు. నాటి నుంచి 25వరకు ప్రభుత్వ సెలవులు మినహాయించి మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుం దన్నారు. 26న నామినేషన్ల స్క్రూటిని, 29 వరకు నామినేషన్ల ఉపసం హరణకు గడువు ఎన్నికల కమీషన్ నిర్ణయించిందన్నారు. ఉపసంహరణ అనంతరం పోటిలో నిలిచిన అభ్యర్థులను ఫామ్ -7ఎ ద్వారా ప్రకటిస్తా మన్నారు. మే 12వరకు పోస్టల్ బ్యాలెట్లు, శిక్షణ మొదల్కొన ఎన్నికల ప్రక్రియ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతు న్నాయన్నారు. మే 12న పోలింగ్ సిబ్బందికి ఈవిఎంలు, వీవీ ప్యాట్‌లు, స్టేషనరీ ఇతర పోలింగ్ సామాగ్రి అందజేస్తామన్నారు. ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్ మేరకు ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బం దిని వాహ నాల్లో పంపిస్తామన్నారు. మే 13న పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

రూ.16.19లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సోమవారం జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గా లలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు స్వాధీనం చేసుకోవడం తోపాటు, మద్యం సీసాలను సీజ్ చేశారు. తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న చిన్నబజార్ పరిధిలో రూ.9, 90,071/-, బాలాజీ నగర్ పరిధిలో రూ. 5,00,000/-, రాపూరు పరిధిలో రూ. 1,29,000/- నగదు స్వాధీనం చేసుకున్నారు. సంతపేట పరిధిలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి రూ. 900లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసు కున్నారు. గుడ్లూరు పరిధిలో-68, వి. సత్రం -12, సైదాపురం -14, కలిగిరి -6, ఎస్ఆర్ పురం -10, కందుకూరు రూరల్-13, ఎస్ఈబి-215, మొత్తం బాటిల్స్-338 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రచారంలో మహిళలు కీలకం కావాలి : వైసిపి

ప్రజాశక్తి -ఉలవపాడు

వైసిపి అభ్యర్థులు బుర్రా మధు సూదన్ యాదవ్ , విజయసాయిరెడ్డి గెలుపు లో మహిళలు కీలక పాత్ర పోషించాలని వైసిపి కందుకూరు నియోజ కవర్గ మహిళా నాయకురాలు కేశవరపు వెంకట శేషమ్మ అన్నారు. కరేడు గ్రామం లోని ఎస్సీ కాలనీ లోని నాయకులు కార్యకర్తలతో ఆమె సమావేశం అయ్యారు సిఎంజగన్ మోహన్ రెడ్డి సంక్షేమం అందించారన్నారు. ఎన్నికల్లో వైసిపిని ఆదరించాలని కోరారు. గ్రామ కన్వీనర్ దగ్గుమాటి సీతారామిరెడ్డి, రాయుడు, ఎస్సీ మహిళ నాయకురాలు ఆదిశేషమ్మ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న పోలీసులు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్, ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంతాలల్లో అగ్నిమాపక వారోత్సవాల రెండో రోజు కార్యక్రమాల నేపథ్యంలో ప్రజలకు అవగామన కల్పించే కార్యక్రమంలో భాగంగా కరపత్రాల పంపిణీ ,ప్రయా ణికులకు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జిల్లా అగ్నిమాపక అధికారి వాకా శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకు అగ్నిమాపక అది కారి ఎస్.వేణుగోపాలరావు పర్యవేక్షణలో అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రాణనష్టం ,ఆస్తి నష్టం జరగకుండా నివారించేందుకు తీసు కోవాల్సిన జాగ్రత్తలను ప్రయాణికులకు వివరించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రమాద తీవ్రత తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

నేడు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని కొండసముద్రంలోని సర్పంచ్ మన్నం వెంగమ్మ, వెంకట రమేష్‌ల ఇంటి వద్ద సాయంత్రం 4:30 నిమిషాలకు ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు సర్పంచ్ మన్నం వెంగమ్మ, వెంకట రమేష్ తెలిపారు. కందుకూరు వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి..!

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పటి వరకు మైనార్టీలకు అమలు చేస్తున్న 4 శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తామని ప్రకటన చేయడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు రానున్న రాజకీయ సంక్షోభాన్ని గుర్తించి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్, వామపక్షపార్టీలైన సిపిఎం, సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేసిన సమయంలో ఈ ప్రాంతంలో బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఉద్యమాలు చేసి కౌన్సిల్‌లో తీర్మానం చేయించామన్నారు. ప్రస్తుతం చిల్డ్రన్స్

పార్కుగా ఉన్న ప్రాంతంలో గతంలో డంపింగ్ యార్డు ఉండేదని, దీని వల్ల ఈ ప్రాంతం అంతా దుర్గంధభరితమైన వాసనలు వెదజల్లుతూ ప్రజలు ఇబ్బ ందులను గుర్తించి ఆ యార్డును తరలించేందుకు కౌన్సిల్‌లో తీర్మానం చేయడంలో సిపిఎం కీలక భూమికను పోషించిందన్నారు. కార్పోరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్ల హక్కులను కాపాడేందుకు ఎన్నో పోరాటాలు చేసిన ఘనత సిపిఎంకే దక్కుతుందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న తరుణ ంలో కాంగ్రెస్ , సిపిఎం, సిపిఐ, ఆమ్‌ఆద్మీ,వి.సి.కె వంటి పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ప్రజల ముందుకు వస్తున్నామన్నారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కె.రాజు ల్యాండ్ పర్చేజి స్కీం పథకాన్ని అమలు చేయడం, అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమాలకు ఊతం ఇచ్చే విధంగా పనిచేశారాన్నారు. అటువంటి వ్యక్తి నెల్లూరు పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన్నారు. పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తం, నగర నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థినైన మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్ష్యత్రంపై ఓట్లు వేసి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన గ్యారెంటీ కార్డును ఇంటింటికి పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్నా మన్నారు. క్రార్మికులకు కనీసవేతనం వ్యవసాయ దారులు పెట్టుబడికి, కనీస మద్దతు ధర , కార్మికులకు కనీసవేతనం అమలు చేయడం వంటి ప్రధాన అంశాలుగా తీసుకోని ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇరు పార్టీలు విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రచార సమయంలో వివరించి ప్రజలకు భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీకి, వామపక్షపార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, సీనియన్ నాయకులు చంద్రా రాజగోపాల్, నాయకులు కె.అజయ్‌కుమార్, గోగుల శ్రీని వాసులు, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వం రావు, శాఖ కార్యదర్శి అల్లంపాటి శ్రీని వాసులు, నగర నాయకులు పి. సూర్య నారాయణ, బి.పి.నరసింహ, డివైఎఫ్ఐ నాయకులు శేఖర్, తిరుపతి, జగదీష్, మహిళా నాయకులు కత్తి పద్మా,శివకుమారి, సుబ్బమ్మ, రెహెనమ్మ, ప్రజానాట్యమండలి నుంచి వేణు పాల్గొన్నారు.

నెల్లూరు నగరంలోని 39,40 డివిజన్లలో చేపల మార్కెట్ వద్ద చేతివృత్తి దారులు సమన్వయ కమిటీ నాయకులు సిపిఎం అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం చేపట్టారు. వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య, రాష్ట్ర నాయకలు గుంజి దయాకర్, జిల్లా నాయ కులు కటికాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి

అమ్మేస్తాడని విమర్శించారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో కాకాణి అవినీతి, అక్రమాలు, దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. సర్వేపల్లిలో బూడిద, గ్రావెల్, మట్టి, ఇసుక, క్వార్జ్ అమ్ముకొని ప్రజా ధనాన్ని దోచుకు న్నాడని ఆరోపించారు. తాను పెట్టిన కేసులతో కాకాణి లుంగీతో సుప్రీం కోర్టుకు పారిపోయి బెయిల్ తెచ్చుకున్నాడని, కాకాణి వల్లే కంటైనర్ టెర్మినల్ వెళ్లి పోయిందన్నారు. దోచుకోవడంలో కాకాణి నెంబర్ వన్ అని, కాకాణి కారణంగా జిల్లా రైతులు సర్వనాశనమయ్యారని తెలిపారు. దోచుకున్న డబ్బులతో కాకాణి కరోనా ప్యాలెస్ నిర్మించుకున్నాడని తెలిపారు. కూటమి తిరుపతి ఎంపి అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్ రావు మాట్లాడుతూ సంక్షేమం ఒక బూటకమన్నారు. అధికారం ఎవరి సొత్తు కాదన్నారు. జగన్ మోహన్ రెడ్డి తనకు చాలా అన్యాయం చేశాడన్నారు. సర్పంచుల డబ్బులు లాగేసుకున్నారని, బటన్ నొక్కుడు సిఎం రాష్ట్రానికి వద్దు అన్నారు. రాష్ట్రంలో ఉన్న దరిద్రపు పాలన తాను ఎన్నడూ చూడలేదని, జగన్ మోహన్ రెడ్డి ఏం హిట్లర్ కాదన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కావాల న్నారు. రాజకీయ అను భవం లేనివాడికి ప్రభుత్వ సలహా దారుడిగా ఇచ్చారని మండి పడ్డారు.

కక్షసాధింపు ఉండేది పిరికివాడికని, కాకాణి ఒక పిరికివా డన్నారు. రాష్ట్రంలో అవినీతి పోవాలంటే చంద్రబాబు రావాల న్నారు. సర్వేపల్లిలో రాక్షస పాలన పోవా లంటే సోమిరెడ్డి గెలిపిం చాలని, తనకు ఈసారికి అవకాశం ఇవ్వాలని కోరారు.

విరాళం అందజేస్తున్న దృశ్యం

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలో కనిగిరి రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం వెనుక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి అన్న ప్రసాద వితరణ భవనానికి ఐరన్ షాప్ యజమాని గడిపినేని వెంకట్రావు భార్య శ్రీదేవి అన్న ప్రసాద వితరణ భవనానికి రూ 1,00, 116లు విరాళం అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులకు అందజేశారు. మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద వితరణ భవనానికి విరాళం అందజేసిన వారికి వారి కుటుంబ సభ్యులకి అభినందనలు తెలిపారు. గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకట నరసింహం, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు,కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, వీరాస్వామి ఉన్నారు.

నూతన కార్యవర్గం సభ్యులు వీరే..

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : విద్యుత్ ఉద్యోగుల కందుకూరు డివిజన్ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా టివి కష్ణారావు ,డివిజన్ కార్యదర్శి మనోహర్ ,డివిజన్ కార్య నిర్వాహక అధ్యక్షులుగా వి మనీష్ బాబు, ఎస్ .రమేష్‌లు ఆర్గనైజింగ్ సెక్రటరీగా. ఎ రమ ణారెడ్డి డివిజన్ ట్రెజరర్ గా పి మాధవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దండా..ధనమూ..అంతా వారిదే..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారం నిర్వహించుకుంటున్నారు. నాయకులు ప్రజలకు తెలుసు. కార్యకర్తలు ఎవరూ ప్రజలకు తెలియకపోవడంతో ప్రతి రోజూ ఓ ప్రవాసనంగా వైసిపి, టిడిపిలు నువ్వా నేనా అన్నట్లు జనాలను వింత వింత ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

దండా..ధనమూ..అంతా వారిదే..!

ప్రస్తుత ఎన్నికల్లో గతంలో ఎన్నడూ జరగని విచిత్రాలు సాగుతున్నాయి. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమ గ్రామాలకు వస్తే జనసమీకరణ చేసే ప్రజల మద్దతు తమ నాయకుడికి ఉందని చెప్పుకోడానికి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం వైసిపి, టిడిపి ఎంపి, ఎంఎల్‌ఎ అభ్యర్థులకు వింత అనుభవం ఎదురవుతోంది. ప్రతి రోజూ గ్రామీణ ప్రాంతాల్లో రెండు గ్రామాలు, నగరంలో రెండు వార్డుల్లో అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు ఎంఎల్‌ఎలు ప్రచారానికి వెళ్లిన చోట భారీ గజమాలలు, పూల వర్షాలు, బాణా సంచాలు, భోజనాలు, రవాణా ఖర్చులు పెద్ద మొత్తంలో ఖర్చుచేస్తున్నారు. ఒకప్పుడు తమ గ్రామానికి వచ్చిన నేతలు ప్రేమతోనో, గౌరవంతోనూ ఏర్పాట్లు చేసే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆది కనిపించడం లేదు. ప్రతి పైసా అభ్యర్థులు ఖర్చు చేస్తున్నారు. ఒక గ్రామంలో ప్రచారం కోసం రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. భారీ బహిరంగ సభ నిర్వహిస్తే రూ.15 నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చుచేస్తున్నారని సమాచారం. ఇందంతా చూసిన జనం అమ్మోనంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రస్తుతం ఎన్నికల ఖర్చుల్లో లేకపోవడంతో అభ్యర్థులు విచ్చలవిడిగా ఖర్చుచేస్తున్నారు. ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతోంది. అప్పటి నుంచి అభ్యర్థుల ఖర్చుల్లో చేరనుండడంతో అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు. ఎన్నికల సంఘం ఖర్చులపైన దృష్టి పెడితే వైసిపి, టిడిపి అభ్యర్థులందరూ అనర్హులుగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

భవనం ప్రారంభం

ప్రజాశక్తి -కందుకరూరు : పట్టణంలో కనిగిరి రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి అన్నప్రసాద వితరణ భవనం, మినీ కళ్యాణ మండపాన్ని అర్చకులు పున్న మాచార్యులు సోమవారం ప్రారం భించారు. అయ్యప్ప స్వామి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో స్థలదాత మందలపు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఎంఎల్‌ఎ ఎం మహీధర్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ దివి శివరామ్, యువ నాయకులు ఇంటూరి రాజేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు గురు స్వామి కేఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకట నరసిం హం, నల్లబోతుల మురళి, మాదాల వెంకటే శ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీని వాసులు, ఉన్నం వీరాస్వామి, పిడికిటి వెంకటేశ్వర్లు, వి రాజారెడ్డి ఉన్నారు.

వామ్మో..ఎండలు..

నిర్మానుష్యంగా రోడ్లు

ప్రజాశక్తి-విడవలూరు

ఈ ఏడాది భానుడి ప్రతాపం భగభగ అని కాస్తున్న ఎండలకు బయటకు రావాలంటే చిన్న పిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. సోమవారం ఎండ ఎక్కువ కాయడంతో రోడ్లపై మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్మానుషంగా రోడ్లు కనబడ్డాయి. సుమారు 40 డిగ్రీలు ఎండ నమోదైనట్లు సమాచారం. కూలి నాలి చేసుకునే రోజువారి కూలీల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. భానుడి ప్రభావం రోజువారి కూలీలపై పడిందనే చెప్పొచ్చు. రెక్కాడితేగాని డొక్కాడే పరిస్థితుల్లోని కూలీలు ఎంత ఎండ ఉన్నా పనులకు వెళ్లి బతకాల్సిన వారి పరిస్థితి ఎలా ఉంటుందో అది వారికే తెలుసు. భానుడి ప్రభావం ఇలాగే కొనసాగితే తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బంది పడే పరిస్థితులు ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. కూలి పనులకు వెళ్లే కూలీలు ,కార్మికులు పలు ఒంటి పూట బడులు జరుగుతుండడంతో విద్యార్థులు మరింత జాగ్రత్తలు తీసుకుంటూ నీరు ఎక్కువ తాగుతూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.

నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

నామినేషన్లకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరులోని ఆర్ఓ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కోవూరు అసెంబ్లీకి సంబంధించి నామినేషన్లకు గానూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై సోమవారం ట్రాఫిక్ డిఎస్పి శ్రీనివాసరావు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్వో కార్యాలయం నుంచి వంద మీటర్ల వరకు ఎటువంటి వాహనాలను లోనికి అనుమతించమన్నారు. అదేవిధంగా, తాలూకా కార్యాలయ ప్రాంగణం చుట్టూ పటిష్టంగా బారికేడ్లు కూడా ఏర్పాటు చేశారన్నారు. నామినేషన్ పర్వ ముగిసే వరకు ఈ ప్రాంతం అంతా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన తాలూకా కార్యాలయ ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటును నిశిత పరిశీలన చేపట్టారు. కార్యక్రమంలో కోవూరు సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్, తదితరులున్నారు.

ఎంఎల్ఎ ప్రసన్నకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సోమవారం. ఎన్నికల ప్రచారంలో భాగంగా సాలుచింతల నుండి పెద్ద ఎత్తున జన సమూహంతో పడుగుపాడు పంచాయతీలో భారీ ర్యాలీతో రోడ్ షో, బహిరంగ సభ నిర్వహించారు. పంచాయితీలో శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నల్లపరెడ్డి రాజేంద్ర కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానుక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు..

పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఆత్మకూరు బస్టాండ్, స్టౌన్‌హౌస్‌పేట, నవాబుపేట, మార్కెట్, తదితర ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృసిచేయాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు

ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు పొంగూరు నారాయణ ఎనలేని కృషి చేశారని.. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తారని మాజీ మంత్రి నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు.నెల్లూరు నగరం 52వ డివిజన్ రంగనాయకులపేట, గోపురం వీధి, 5వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ ,ఎస్వీఆర్ స్కూల్ పలు ప్రాంతాలలో ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం ఆమె సోమవారం నిర్వహిం చారు, ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు నారాయణ, విపిఆర్‌లను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ . నెల్లూరు నగర అభివృద్ధి ప్రదాత అయినటువంటి నారాయణను గెలిపించు కోవాలని, నగర ప్రజలు తమకు భరోసా ఇస్తున్నార న్నారు.ఈ ప్రాంత ప్రజలు దోమలు, మంచినీటి సమస్యను తెలిపారని, టిడిపి అధికారం లోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు పూర్తి చేసి దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి ఇంటికి మినరల్ వాటర్ అందిస్తామన్నారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

వేమిరెడ్డి దంపతుల ప్రచారం

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలం, ఊటుకూరు పంచాయతీ లోని పెద్దపాలెం గ్రామంలో వేమిరెడ్డి దంపతులకు మద్దతుగా వారి అల్లుడు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎన్నికల ప్రచారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజా సేవ చేయడానికి వచ్చిన వేమిరెడ్డి దంపతులను గెలిపించుకోవాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. ఈ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ మా లక్ష్యం:విపిఆర్


శంకుస్థాపన కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజలకు సేవ చేసేందుకు తాము ఎప్పుడూ ముందు ఉంటామని నెల్లూరు పార్లమెంటు ఎన్‌డిఎ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్థానిక బివినగర్‌లోని జివిఆర్‌ఆర్ కళాశాల ఆవరణలో దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించే దేవిరెడ్డి శారద సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింహపురి వైద్య సేవా సమితి నిర్వహించనున్న ఈ ఆసుపత్రిని దేవిరెడ్డి శారద ట్రస్ట్ నిర్మించనుంది. ఈ శంకుస్థాపన సందర్భంగా వెమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతూ.. ప్రజలకు సేవ చేసేందుకు తానెప్పుడూ ముందు ఉంటానని స్పష్టం చేశారు. గతంలోనూ ఈ సమితికి పలు విధాలుగా సహాయ సహకారాలు అందించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ దేవిరెడ్డి సుధాకరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సింహపురి వైద్య సేవా సమితి ఛైర్మన్ సీతారామిరెడ్డి ఇతర ముఖ్య సభ్యులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. 2021 నుంచి డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. డిఎస్ఆర్ ట్రస్ట్ ఇలాగే మరింత మందికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

ఎస్‌కె బాబు మృతి పార్టీకి తీరనిలోటు

ప్రజాశక్తి-విడవలూరు

రాష్ట్రస్థాయి కళా జాత సభ్యులు షేక్ బాబు సోమవారం అకాల మృతి చెందారు. ఆయన మరణ వార్త విని పార్టీ నాయకులు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్, స్థానిక కార్యదర్శులు, జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, ఆయన చివరి అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కళా జాతాలో ఎంతో హుషారుగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొని షేక్ బాబు అందరినీ ఉత్సాహపరిచే వాడని, అతని జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.మృతుని కుటుంబానికి సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
A.S.No. 54/2019
మహంకాళి నవీన్ కుమార్ - అప్పిలెంట్ / వాది
Vs
1. మహంకాళి మోహనా చారి
వగైరాలు - రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
To,
మహంకాళి మయ బ్రహ్మాచారి (R2),
S/o **సీతారాములు,** రామాలయం వీధి,
వెంగళరావు నగర్, కావలి,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై అప్పిల్‌లో అప్పిలెంట్ శ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో O.S.No. 340/2009 దావా డిక్రీపై అప్పీలు వేసినందున మీ నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది : 18-04-2024 కి వాయిదా వేసియున్నారు. కావున మీరు **తే18-04-2024** దిన పగలు **ఉ॥ 10.00 గం॥లకు** స్వయముగా కానీ లేదా మీ లాయరు గారి ద్వారా హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల పై అప్పీలును మీ పరోక్షముగా తీర్మానించబడును అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
బి.వి.శేషయ్య, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, కందుకూరు.

గోల్డ్ మెడల్ ప్రదానం

వై.దేవి ప్రసన్న

ప్రజాశక్తి-నెల్లూరు

తిరుపతి శ్రీవేంటేశ్వరవిశ్వ విద్యాలయం క్యాంపస్‌లో 2021-2023 విద్యా సంవ్సరానికి ఎల్‌ఎల్‌ఎం కోర్సులో పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. నెల్లూరు నగరంలోని మూలాపేటకు చెందిన వై. దేవిప్రసన్న పరీక్షా ఫలితాలలో 75.2 శాతం మార్కులు సాధించి గోల్డ్ మెడల్‌కు ఎంపికైంది. పలువురు అధికారులు, ప్రముఖులు, తల్లితండ్రులు, స్నేహితులు, బంధువులు, తోటి విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు. ఆమె మున్ముందు ఇంకా ఉన్నత స్థానానికి చేరుకొని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని కోరారు. సీమాంధ్ర విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్రకన్వీనర్‌గా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తూ, ఉన్నత చదువులు చదువుతూ విద్యార్థి, యువతకు ఆదర్శంగా నిలుస్తుండడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్రిపాడు మండల కేంద్రంలో నిర్వహించిన టిడిపి కూటమి అభ్యర్థుల ప్రజాగళం బహిరంగ సభకు ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని సశ్యశ్యామలం చేసేందుకు ఆనం సంజీవరెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్ పథకం తీసుకువచ్చా రన్నారు. ప్రజల దాహార్తిని తీర్చి మెట్ట ప్రాంతం అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ.1600 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ప్రతి పక్షంలో ఎంఎల్ఎ గెలిచారు. 5యేళ్ల గడిచిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయలేదన్నారు. ఇతర దేశాల నుండి మోటార్లు, పంపులు తెచ్చినా ఇప్పుడు అవి

అభివాదం చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి

తుప్పు పట్టాయన్నా రు. ప్రస్తుత ఎంఎల్ఎ ఏదో ఒక రోజు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వెంకటగిరి ఎంఎల్ఎగా ఉండగా ముఖ్యమంత్రిని ప్రాజెక్ట్‌లు పూర్తి చేయాలని అడిగితే అవమానంగా బయట కు పంపారన్నారు. మండలానికి తాము మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల లు తెచ్చామన్నారు. హై స్కూల్ భవనాలు, ఆసుపత్రి భవనాలు తాను ఎంఎల్ఎగా ఉన్నప్పుడు తెచ్చామని, ప్రస్తుత ఎంఎల్ఎ ఏమీ తీసుకు రాలేదన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు రెండు అగ్నిమాపక కేంద్రాలు మంజూరు కాగా మెట్ట ప్రాంతంలో పొగాకు రైతుల కోరిక మేరకు పట్టుదలతో ఒక కేంద్రాన్ని తీసుకొచ్చామ న్నారు. బ్రాహ్మణపల్లిలో పశు వైద్యం కోసం గోపాలమిత్రను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో ఒకే సారి 5విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరు చేశామని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేస్తామని హామీనిచ్చారు.

అనంతరం పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుకు ఎంపి ల్యాండ్స్ కింద అనేక అభివృద్ధి పనులు చేశామ న్నారు. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిందని, ఎన్‌డిఎ భాగస్వామ్యంతో అభివృద్ధి చెందుతుంద న్నారు. సర్పంచ్ షేక్ బీబీ జాన్, ఉప సర్పంచ్ చెన్నప నాయుడు, వైసిపి నాయకులు సోంపల్లి ఓబులేసు, బ్రాహ్మణ పల్లి వైసిపి సర్పంచ్ పెనగలూరి పెద్ద ఓబులేసు టిడిపి కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎలు విజయరామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బిజెపి నాయకులు ఆంజనేయరెడ్డి, జనసేన నాయకులు శ్రీధర్ గిరినాయుడు టిడిపి మండల అధ్యక్షులు ఆదికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ సర్పంచ్ నారాయణ, గంగినేని శ్రీనివాసులు, గంగినేని కొండలరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాసవి క్లబ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

వాసవి క్లబ్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో వాసవి క్లబ్ యూనిట్ క్లబ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వివిన్ నున్నా సంతోష్ కుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా పేదలకు సేవ చేయడం, ఆర్యవైశ్యుల్లో యూనిటీని పెంపొందించడం అనేది ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ టు చైర్మన్ సాయిరాం, జోన్ చైర్మన్ సునీత, రీజియన్ సెక్రెటరీ హరిబాబు మాట్లాడారు.

నూతన కార్యవర్గం

ఆత్మకూరు వాసవి క్లబ్ నూతన కార్యవర్గం జనరల్ సెక్రెటరీ మిట్టా సుధాకర్, ట్రెజరర్ డాక్టర్ మెంటా వెంకట సందీప్, ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వివిన్ నున్నా సంతోష్ కుమార్, ఆత్మకూరు పట్టణంలో వాసవి క్లబ్ యూనిటీ ఆత్మకూరు క్లబ్‌ను ఆ క్లబ్ ఐఇసి ఆఫీసర్ శబరిష్ గుప్తా, జిల్లా గవర్నర్ పేర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'పసుపులేటి' గూటికి కాటంరెడ్డి అనుచరులు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్‌కు భారీగా బలం పెరుగుతోంది. వైసిపి, టిడిపిల నుంచి భారీ ఎత్తుగా పసుపులేటి శిబిరానికి నేతలు, కార్యకర్తలు చేరుకుంటున్నారు. సోమవారం తాజాగా మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరులు పంగా వెంగళరెడ్డి, పఠాన్ అనీఫ్, తిరుమలరెడ్డి తదితరులు పసుపులేటి సుధాకర్ గూటికి చేరారు. పసుపులేటి సుధాకర్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. నిస్వార్థంగా పనిచేస్తున్న సుధాకర్‌ను గెలిపించుకునే బాధ్యత తమపై ఉందని నేతలు అన్నారు. వైసిపి, టిడిపిలో తాము ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామన్నారు. మాజీ ఎంఎల్ఎ విష్ణువర్ధన్ రెడ్డి పేరు బ్యాలెట్లో ఉంటుందని అనుకున్నామని, కానీ ఆయన తీసుకున్న నిర్ణయాన్ని తాము ఏకీభవించలేమని తెలిపారు. అందుకోసమే కావలి నియోజకవర్గంలో ఎలాంటి స్వార్థం లేకుండా అభివృద్ధి చేస్తున్న పసుపులేటి సుధాకర్ చెంతకు తాము చేరామని వెల్లడించారు. కావలి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటన చేసి పసుపులేటి సుధాకర్‌కు మంచి మెజారిటీని తీసుకువస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ వైసిపి టిడిపి శిబిరాలు ఖాళీ అయిపోతున్నాయన్నారు. స్వచ్ఛందంగా తమ చెంతకు అనేకమంది నేతలు, కార్యకర్తలు చేరుకుంటున్నారని వారందరికీ సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ సరైన ప్రాధాన్యత ఇస్తామని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో స్వతంత్ర అభ్యర్థిగా తాము గెలుపొంద బోతున్నామని వెల్లడించారు. నియోజకవర్గాన్ని సొంత నిధులతో అభివృద్ధి చేసే బాధ్యత తనదని సుధాకర్ తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కావలి

కావలి పట్టణంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న తిరుమల జనరల్ స్టోర్స్ డాక్టర్ పాదర్తి నాగరాజు షాప్ దగ్గర ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ ఆదేశాల మేరకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం సభ్యులు అనుమల శెట్టి కామాక్షి, దుగ్గిశెట్టి హేమలతల ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దుగ్గిశెట్టి వెంకట సత్యనారాయణ - హేమలతలు సొంత నిధులు వెచ్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేశామన్నారు. ఇప్పుడు డబ్ల్యూ.ఎ.ఎం. ద్వారా వేసవి కాలం పూర్తి అయ్యేవరకు ఈ చలివేంద్రం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా పాదచారులకు, వాహనదారులకు శీతల పానీయాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వామ్ సభ్యుడు పాదర్తి నాగరాజును మహిళా సభ్యులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పాదర్తి నాగరాజు మాట్లాడుతూ సేవా

చలివేంద్రంలో శీతలపానియాలను అందజేస్తున్న దృశ్యం

కార్యక్రమాలు చేస్తున్న మహిళా సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటూ తమ సహాయ సహకారాలు అందిస్తా మని, వారికి ఒక సోదరుడుగా ముందుండి నడిపిస్తామ న్నారు. కార్యక్రమంలో అనుమల శెట్టికామాక్షి, దుగ్గిశెట్టి హేమలత, దుగ్గిశెట్టి తేజస్వరి, ఇన్నమూరి హేమలత, అమరా కామాక్షి, బొగ్గవరపు శ్రీలక్ష్మి, పబ్బిశెట్టి సునీత, పానుగంటి జ్యోతి, కమల మనీహరి, లక్ష్మీ దీప్తి, మట్టా పార్వతి, నేరెళ్ల సుధారాణి, రమాదేవి, సువర్ణ, పబ్బిశెట్టి కళ్యాణి, ఇన్నమురి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

అంబేద్కర్ జయంతి వారోత్సవం

ప్రజాశక్తి-కావలి

స్థానిక వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నతపాఠశాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వారోత్సవాలు సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన కులవ్యవస్థ, అంటరానితనంపై సామాజిక అసమానతలపై పోరాడిన గొప్ప సాంఘిక సంఘ సంస్కర్త, బహుముఖ విద్యావేత్త, రాజకీయవేత్త అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు అని భారత రాజ్యాంగ నిర్మాత అని భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి అని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయలు కె.జయప్రకాష్, సీనియర్ టీచర్స్ బి.శాంతకుమారి, బి.శర్వాణి, కె.ఎస్.అంజాద్ అలీ, ఐ.శ్రీనివాసులు, ఎన్‌సిసి ఆఫీసర్ టి.కొండారెడ్డి, షేక్ సాబిరా బేగమ్, వై.రజని, కె.విజయలక్ష్మి, బి.సుమనా, ఎ.వి సుబ్బయ్య, కె.ఏసురత్నం, షేక్.మహబూబ్ మస్తాన్, హేమలత, షేక్.సఫియా, అనూరాధ, టి.కనకలక్ష్మి, లతోపాటుగా స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు అరుణ, మృదుల, విద్యార్థులు తదితరులు తొలుత చిత్రపటానికి పూలమాల వేసి, పూలతో నివాళులర్పించారు.

'మన్నేటి'కి ఘన సత్కారం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి మాజీ ఎఎంసి చైర్మన్, మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నేటి వెంకటరెడ్డిని టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో ఉదయగిరి మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు, మిత్రులు మన్నేటి వెంకటరెడ్డిని ఘనంగా గజమాలతో సత్కరించారు. సన్మాన కార్యక్రమానికి టిడిపి మండల కేడర్‌తో పాటు స్థానికంగా అధిక సంఖ్యలో మన్నేటి వెంకటరెడ్డి, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పడం చాలా సంతోషంగా ఉందని, పార్టీ ప్రతిష్ట కోసం పార్టీ గెలుపు

'మన్నేటి'ని సత్కరిస్తున్న నాయకులు

కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి మున్సిపల్ చైర్‌పర్సన్ చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ఆదివారం రాత్రి 11 గంటలకు ఆత్మకూరు నియోజవర్గ కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పి ఆమెను సాదరంగా ఆహ్వానించారు. ఆత్మకూరు మెట్ట ప్రాంతాన్ని గతంలో ఆనం రామనారాయణరెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని మరలా ఆయన

ఆనం సమక్షంలో చేరిన మున్సిపల్ చైర్‌పర్సన్

సురా భాస్కర్ రెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి కౌన్సిలర్ రమాదేవి, పలువురు పాల్గొన్నారు.

ఆత్మకూరులో వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్న కానీ ఆయనను మళ్లీ గెలిపించుకుంటే ఆత్మకూరు అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, అందువల్లే టిడిపిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పులిమి శైలజరెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి అభినవ్‌రెడ్డి, నిహారికరెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి

మా నాన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్‌ఎగా ఆశీర్వదించాలని మేకపాటి అభినవ్ రెడ్డి – నిహారిక రెడ్డి దంపతులు ఇంటింటి ప్రచారంలో కోరారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా నగర్‌లో ఇంటింటి ప్రచారాన్ని మొదటగా తండ్రి గెలుపునకు తనయుడు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోమారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. తన పెద్దనాన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి శాసనసభ్యునిగా పార్లమెంట్ సభ్యునిగా నియోజకవర్గంలో విద్యపై ప్రత్యక్ష దృష్టి పెట్టి అనేక కళాశాలలు పాఠశాలలు నిర్మించారన్నారు. తనతండ్రి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మొట్టమొదటిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మేకపాటి కుటుంబ సభ్యులు ఈ నియోజకవర్గానికి చేసిన సేవను గుర్తించి తన తండ్రికి మద్దతు తెలపాలని, అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంభాకం విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాయకులను కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. మొదటిగా స్థానిక చర్చి, దర్గా, శివాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. వందలాది మహిళలు అభినవ్ రెడ్డి దంపతులకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, జెఎసి కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, ఎంపిటిసిలు షేక్ పెద్ద మస్తానీ, ఎద్దాని, గొల్లపల్లి తిరుపతయ్య, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్థాని, ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రసాద్, ఎస్‌సిసెల్ నాయకులు గడ్డం హజరత్, వైసిపి నాయకులు సలీం పెంచలయ్య, ఏడుకొండలు, నానాజీ, శ్రీను పాల్గొన్నారు.

సీతారామపురంలో..

ప్రజాశక్తి-సీతారామపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు తెలిపారు. సోమవారం సీతారామపురం పంచాయతీలోని కొట్టాల గ్రామంలో వైసిపి అభ్యర్థుల విజయం కోసం పర్యటించి, వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించా లని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారం లోకి రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైసిపి యూత్ జాయిం ట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమరాజు, వార్డ్ మెంబర్లు కటారి శ్రీనివాసులు, కొండమురి రవీంద్ర, షేక్ భాషా, ఏనుగుల రూపేష్, పిడుగు నవీన్, తదితరులున్నారు.

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంతిమ విజయం ప్రజాబలం ఉన్న నాయకుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి దేనని పలువురు నాయకులు అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం వాసిలి గ్రామంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా రూరల్ వైసిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ధనబలంతో ఏమైనా చేయగలమని తెలుగుదేశం నాయకులు పగటి కలలు కంటున్నారని, ఆత్మకూరు నియోజక వర్గ గత చరిత్ర పరిశీలిస్తే ప్రజాబలం గల నాయకుడే ఎంఎల్‌ఎగా ఎన్నుకోబడ్డాడని, ఇప్పుడు కూడా ప్రజా బలం గల విక్రమ్‌రెడ్డి తిరిగి ఆత్మకూరు శాసనసభ్యులుగా మరొకసారి ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మి, మండల కన్వీనర్ జితేంద్రనాగ్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు, మండల పరిషత్తు వైస్ చైర్మన్ ప్రమీల, సొసైటీ చైర్మన్లు వేణుగోపాల్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, సర్పంచులు రమాదేవి, సతీష్, వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు లక్ష్మణ్ రెడ్డి, గిరి నాయుడు, మస్తానయ్య, రఫీ, భాగమ్మ, గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-సంగం

సంగంలో టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రంగమయూర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదరణ చూసి ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణ రెడ్డి గెలుపు తథ్యమన్నారు. ఆనం రామనారాయణ రెడ్డి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశారని ఆ అభివృద్ధి చూసి ప్రజలు ఆనం రావాలని కోరుకుంటున్నారన్నారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆనం కుటుంబాన్ని టూరిస్ట్ పొలిటీషియన్స్ అనడం హాస్యాస్పదంగా ఉందని, జిల్లాలో ఎవరు టూరిస్ట్ పొలిటీషియన్‌లో ప్రజలందరికీ తెలుసన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, నాయకులు కోటు కరుణాకర్ రెడ్డి, కర్నాటి రవీంద్రా రెడ్డి, శేషయ్య, వెంకటేశ్వర్లు యాదవ్, బాణా శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, కాకు మధు, వాసుదేవ రెడ్డి, ప్రకాష్, గణేష్ నాయుడు, షేక్ బాబు, మంజుల నాయుడు, జనసేన నాయకులు మావిళ్ల ఆనందరావు, మధన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాటంరెడ్డి క్యాంపు కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయ సాయి రెడ్డికి, మాజీ ఎంఎల్ ఎ కాటంరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి కి

అనుబంధంగా వారి కార్యకలాపాల కోసం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎన్నికల నిమిత్తం ప్రారంభించిన ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపిని, జగనన్నను, గెలిపించుకోవడం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రజల భవిష్యత్తు బాగుం డాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలని, మంచి జరిగి ఉంటే సహకరించమని కోరారు.

పిల్లపేరువాగులో దగ్ధమవుతున్న చెట్లు

చెట్లు దగ్ధం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కనియంపాడు పిల్లపేరు వాగులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. దాంతో వాగులో నీటి చెమ్మ లేకపోవడంతో గడ్డి, చెత్తాచెదారం, చెట్లన్నీ తగలబడి పోయాయి. వాటిని ఆర్పేందుకు కూడా ఎవరూ సహకరించలేక పోయారు. విలువైన చెట్లు కాలిపోతున్నాయి. దాంతో భవిష్యత్తులో జీవరాశులకి కనీసం నిలువ నీడ లేకుండా పోతుంది. ఇది ఎవరు చేశారో కానీ ఈ దుశ్చర్య మంచిది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కావలి

క్రిష్ణారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకు సహకరించాలని టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రజలను కోరారు. కావలి పట్టణంలోని 20, 21, 24 వార్డుల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. బాణసంచా పేలుస్తూ, పూలవర్షం కురిపిస్తూ అభిమానులు సందడి చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు వింటూ పరిష్కార మార్గాలు చూపుతూ క్రిష్ణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆయన అడుగడుగునా జన నీరజనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వార్డులోని ప్రతి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే 50 సంవత్సరాలు నిండిన వారికి రూ.4వేల పెన్షన్ ఇంటి వద్దనే ఇస్తామని తెలిపారు. అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయన వివరించారు. వలంటీర్లను టిడిపి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయన్నారు. యువత భవితకు బాబు హామీ ఇస్తున్నారన్నారు. కావలి ఎంఎల్‌ఎగా తనకు ఒక్క అవకాశం కల్పిస్తే కావలిని అభివృద్ధి చేస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. కావలి ఎంఎల్‌ఎగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబు రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కార్యదర్శి మంద కిరణ్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 26వ వార్డుకు చెందిన ఇద్దరు గృహ సారథులు, ఒక వాలంటీర్ సోమవారం టిడిపిలో చేరారు. గృహ సారథులు తాళ్లపాలెం రమణమ్మ, మారేడు వెంకట రమణమ్మ, వలంటీర్ శీలం లక్ష్మీ నారాయణ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కోళ్లదిన్నె వైసిపి నాయకులు చేరిక

బోగోలు మండలం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు మిట్ట వినయ్, జ్యోతి సురేష్, పందిపట్ల కొండయ్య సోమవారం టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ గ్రామాల్లో వెలుగులు నింపాలన్న, గ్రామాలు సస్య శ్యామలంగా ఉండాలన్నా కావ్య క్రిష్ణారెడ్డి ఎంఎల్‌ఎగా గెలవాలన్నారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి, ఆయనపై ఉన్న నమ్మకంతో టిడిపిలో చేరామన్నారు. కార్యక్రమంలో బాబ్జి, సుబ్బరాయుడు, మల్లి, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గూటికి అంబేద్కర్ నగర్ వాసులు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీ అంబేద్కర్ నగర్ గ్రామం వాసులు సోమవారం బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిండిగుంట ప్రభాకర్, అమ్ముల సాల్మాన్ ఆధ్వర్యంలో నిర్వాహించిన కార్యక్రమంలో గ్రామంలోని వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వీరికి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని, ఈ గ్రామాన్ని దత్తత తీసుకొని ఇల్లు, రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి, జనసేన నాయకుడు సిద్దు, బత్తిన ఆనందం, దావీదు, నిడిగుంట శీనయ్య, విడవలూరి వెంకయ్య, జిల్లా నాయకులు సుధీర్ బాబు, పెండ్లి రాజేష్, రవి, ప్రసాద్, గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'కాకర్ల' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న కాకర్ల సునీల్

ప్రజా సేవకుడు, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను గెలిపించాలని కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ కోరారు. సోమవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో తెలుగుదేశం బూత్ లెవల్ నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మట్ల రామయ్య లక్ష్మయ్య ఏర్పాటు చేసిన మహిళలతో ఆయన మాట్లాడారు. ప్రజలు సేవ చేసేందుకు అన్న కాకర్ల సురేష్ అనేక పథకాలతో నియోజకవర్గ ప్రజల ముందుకు వచ్చారని, అలాంటి వారిని మీరు ఆశీర్వదిస్తే మహిళలను ఆర్థికంగా అభివృద్ధి నిరుద్యోగ నిర్మూలన వలసల నివారణకు ఫ్యాక్టరీలు నిర్మాణం చేపట్టి ప్రతి మహిళను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామన్నారు. మరి కొందరు మహిళలకు అన్న కాకర్ల సురేష్ అధికారం చేపట్టగానే మీరు కోరిన సమస్యలన్నింటినీ ముందుగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మట్ల బ్రదర్స్ రామయ్య లక్ష్మయ్యలను అభినందించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణదారుల ఆగడాలు..

- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి-సీతారామపురం

మద్యం షాపుల అమ్మకాలపై ఇసి కుదించిన నిర్ణయంతో మండలంలోని బెల్ట్ దుకాణదారులు పండగ చేసుకుంటున్నారు. సాయంత్రం సుమారు ఆరు గంటల నుండి మరుసటి రోజు 11 గంటల వరకు బెల్టు దుకాణాల వద్ద మందుబాబులు క్యూ కడుతున్నారు. మండలంలోని బోడ సిద్ధయ్యపల్లి, పోలంగారిపల్లి, బసినేనిపల్లి గ్రామాలలో విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మద్యం దుకాణం నుండి అధిక మొత్తంలో మద్యం బాటిళ్లను బెల్టు నిర్వాహకులు కొనుగోలు చేసి బాటిల్‌పై రూ.10 నుండి రూ.20 వరకు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. మామూళ్ల మత్తులో ఎస్ఇబి అధికారులు పట్టించుకోవడం లేదని మందు బాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు పారదర్శకంగా జరగాలనే

ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ మద్యం దుకాణాల సమయాన్ని కుదించడం, అమ్మకాలు తగ్గించే క్రమంలో తీసుకున్న నిర్ణయాలు మండలంలోని అక్రమ మద్యం బెల్టు నిర్వాహకులకు వరంలా మారాయి. గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తెరచి మందు బాబులకు పుష్కలంగా మద్యం బాటిళ్లను అందించే వారు. మద్యం షాపు గత సంవత్సరంలో ఏప్రిల్, మే లలో వచ్చిన నెలసరి ఆదాయాన్ని సరాసరి చేసుకుని రోజు వారి టార్గెట్‌ను నిర్ణయించడంతో మద్యం దుకాణాలు సాయంత్రం కల్లా మూసి వేయడం జరుగుతుంది. అయితే ఇటీవల అక్రమ మద్యం సరఫరా అడ్డుకట్ట నియంత్రణలో భాగంగా ఉదయం 11 గంటల నుండి మద్యం షాపులు తెరిచి టార్గెట్ పూర్తి కాగానే షాపులను మూసివేయడంతో మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. కొందరు మద్యం దుకాణాల సిబ్బంది బెల్టు షాపు నిర్వాహకులతో కుమ్మక్కై బాటిల్‌కు రూ.10 నుండి రూ.20 వసూలు చేస్తూ టార్గెట్ మేర మద్యం బాటిళ్లను బెల్టు దుకాణాలకు చేరవేస్తున్నారని అభియోగాలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం దుకాణాలు మూసివేసినప్పటి నుండి బెల్ట్ షాపుల నిర్వాహకుల ఇళ్ల వద్ద మందుబాబులు చక్కర్లు కొడుతున్నారు. మండలంలోని ప్రధానంగా బోడసిద్దాయపల్లి, పొలంగారిపల్లి గ్రామాలలో ఎక్కువగా అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. చుట్టుపక్కల గ్రామాల నుండి మద్యం దుకాణాల నిర్వాహకుల ఇళ్ల వద్ద మందుబాబులు చేరుకోవడంతో ఒక్కసారిగా అక్రమ మద్యం అమ్మకాలకు డిమాండ్ పెరిగింది. బెల్ట్ షాపు నిర్వాహకుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కళకళలాడుతుంది. బెల్ట్‌షాపు నిర్వాహకులకు పరోక్షంగా ఎస్ఇబి అధికారుల సహకారం ఉన్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక్కో బాటిల్‌పై రెండు వందల రూపాయల మేర అధిక రేట్లు తీసుకొని బెల్టు నిర్వాహకులు మద్యం బాటిలను విక్రయిస్తున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అక్రమ మద్యం రవాణాపై సివిల్ పోలీసులు గట్టి చర్యలు చేపడుతున్నా గ్రామాలలో బెల్టు షాపు నిర్వాహకులు చాకచక్యంగా వారి అమ్మకాలు జరుపుతూనే ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈసీ ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని అక్రమ మద్యం అమ్మకాలు, సరఫరాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనాల తనిఖీలో నగదు సీజ్

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉడ్-హౌస్ పేట వద్ద ఎస్‌పి ఆదేశాల మేరకు రూరల్ సిఐ నాగభూషణం, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి సోమవారం వాహనాలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అల్లూరు నుంచి పాత బంగారుపాలెం వెళుతున్న స్కూటీలో రూ.1,85,500 నగదును సీజ్‌చేశారు. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్లకూడదని తెలిపారు. వారి వద్ద ఎటువంటి ఆధారాలు చూపనందున రూ.1,85,500 నగదును సీజ్ చేశారు. కావలి నియోజకవర్గం పరిధిలోని ఆర్ఒకు కూడా సమాచారం అందించాలని డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీకి వారు వద్ద ఆధారాలు చూపించి తీసుకోవాలన్నారు.

మద్యం పట్టివేత

ప్రజాశక్తి-సీతారామపురం

అక్రమ మద్యాన్ని తీసుకెళ్తున్న బెల్టు నిర్వాహకుడిని ఎస్ఐ పత్తిపాటి అనూష పట్టుకున్నారు. ఎస్ఐ పత్తిపాటి అనూష తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని బోడ సిద్దయ్య పల్లి గ్రామానికి చెందిన జల సూత్రం వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ప్రతిరోజు సీతారామపురంలో మద్యాన్ని కొనుగోలు చేసి అధికరేట్లకు అమ్ముతున్నాడనే సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు సీతారామపురం నుండి వెళ్తున్న మార్గం మధ్యలో మారంరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు వద్ద మద్యం దుకాణ నిర్వాహకుడిని పట్టుకోగా అతని వద్ద 10 మద్యం బాటిళ్లు ఉన్నాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి వరికుంటపాడు



మండలంలోని రామపురం, వెంగమాంబపురం, వేంపాడు, రామదేవులపాడు, గణేష్‌పురం, నారసింహపురం, తూర్పు రొంపి దొడ్ల, గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎంసిసి మండల నోడల్ అధికారి తోట వెంకటకృష్ణ కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పూర్తి బాధ్యత సెక్టరల్ అధికారులదే అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న వసతులు పరిస్థితి కల్పించాల్సిన సౌకర్యాలు గుర్తి వివరాలను నమోదు చేసుకున్నారు. అదేవిధంగా రామదేవులపాడు కనియంపాడు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి నిర్వాహకులకు హెచ్‌ఎంలకు సూచనలు సలహాలు తెలియజేశారు. ఆమెవెంట పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఒలు ఉన్నారు.

రజక నాయకుల సమావేశం

ప్రజాశక్తి-కలిగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆదేశాల మేరకు, జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి, తెలుగునాడు రజక ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంజాం రాఘవేంద్ర ఆధ్వర్యంలో బిసి నాయకులు, రాష్ట్ర డాక్టర్ సెల్ అధ్యక్షులు శ్రీ జడ్ శివ ప్రసాద్ అధ్యక్షతన జిల్లా రజక ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయ్యే ఎలక్షన్స్‌లో ఏవిధంగా ముందుకు వెళ్లాలి.. ఏ కార్యక్రమాలు చెయ్యాలనేది చర్చించారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు బిసిసెల్ కార్యదర్శి గంధం అంకయ్య, కోవూరు నియోజకవర్గ రజక సాధికార సభ్యుడు వల్లూరు శ్రీనివాసులు, జనసేన సభ్యుడు తుమ్మల ప్రసాదు, విడవలూరు మండలం ఆత్మకూరు వెంకటేశ్వర్లు, కావలి నియోజకవర్గం బిసిసెల్ ప్రధాన కార్యదర్శి వేటూరు శివకుమార్, ఉదయగిరి నియోజకవర్గం నాయకుడు గంజం మహేష్, కందుకూరు నియోజకవర్గం పోతురాజు, రూరల్ నియోజకవర్గం రజక సాధికార సభ్యుడు ఎం.కిష్టయ్య, రజక సాధికార సభ్యుడు ఎం.పవన్, 31 డివిజన్ సభ్యుడు సుబ్బారావు, మహిళా నాయకురాలు వేదవతి, 23వ డివిజన్ సుందరయ్య, పొదిలి మోహన్, నెల్లూరు సిటీ నియోజకవర్గం మహిళా నాయకురాలు కోరుటూరి రవణమ్మ, టిడిపి సీనియర్ నాయకుడు భీమవరపు వెంకటేశ్వర్లు, ఆత్మకూరు నియోజకవర్గం మక్తపురం శీనయ్య, సర్వేపల్లి నియోజకవర్గం ఎం.వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి

ప్రజలందరూ ఆలోచించి కావలిని అభివృద్ధి చేసుకునేందుకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్‌కు ప్రతిఒక్కరూ ఓట్లు వేసి గెలిపించాలని పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ కోరారు. సోమవారం కావలి పట్టణంలోనే 5వ వార్డులో వార్డు ఇంచార్జి బూచి శివ ఆధ్వర్యంలో పసుపులేటి సుగుణమ్మ ప్రతి ఇంటికి తిరిగారు. పసుపులేటి సుధాకర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఆమె ప్రజలకు అందజేసి వివరించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా కావలి అభివృద్ధి శూన్యమన్నారు. ఇప్పటికీ వార్డులలో సక్రమమైన రోడ్లు, డ్రైనేజీలు ఎలాంటి వసతులు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆమె తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి సేవ చేసేందుకు వచ్చిన పసుపులేటి సుధాకర్‌కు ఓటు వేసి గెలిపిస్తే కావలిలో ఉన్న అన్ని వార్డులలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని, తన సొంత నిధులతోనే ఇవన్నీ చేస్తామని ఆమె ప్రజలకు హామీనిచ్చారు. కార్యక్రమంలో కోట వెంకట్, మైనంపాటి జగదీష్, వేణు, అరుణ్ కుమార్, నాప కోటేశ్వరరావు, గాధంశెట్టి మల్లికార్జున, గుంజి శ్రీనివాసులు, షేక్ అవినాష్, షేక్ బాషా, షేక్ అవినాష్, పంగా వెంగళరెడ్డి, తిరుమలరెడ్డి, హనీఫ్, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి

కాపులకు ప్రాధాన్యత కల్పించేది టిడిపి మాత్రమేనని రాష్ట్ర టిడిపి కార్యదర్శి, రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు తెలిపారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో నెల్లూరు జిల్లా కాపునాడు అధ్యక్షులు గుద్దేటి ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుప్పం నుండి శ్రీకాకుళం వరకు పర్యటన చేపట్టానని, కాపుల ఓట్లను టిడిపికి వేయించడానికి కృషి చేస్తున్నానన్నారు. టిడిపి ప్రభుత్వంలో కాపులకు వేల కొట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి కాపులకు ఎలాంటి పథకాలు అందివ్వలేదన్నారు. కాపులకు చంద్రబాబు ఇచ్చిన రిజర్వేషన్‌లను కూడా తీసివేశారన్నారు. అలాగే గ్రేటర్ రాయలసీమ జిల్లాల్లో కాపులకు ఒక్క ఎంఎల్ఎ, ఎంపి, ఎంఎల్‌సి సీట్ గానీ ఇవ్వని వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు. కాపులను ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధి పరంగా వైసిపి ప్రభుత్వం దెబ్బ తీసిందన్నారు. రాష్ట్రంలో టిడిపి అభ్యర్థులను కాపులు గెలిపించు కోవాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కాపు సోదరులంతా ఏకమై కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శింగంశెట్టి పద్మావతి శ్రీదేవి మాట్లాడుతూ కాపు నాయకుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లుపై వ్యక్తిగత దూషణ తగదన్నారు. కార్యక్రమంలో కాపు జెఎసి సభ్యులు సిద్ది నూకరాజు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు, సాదు శ్రీధర్, కనకకిరీటి రామకృష్ణ, అలహరి నరసింహారావు, లేళ్ల శ్రీనివాసులు, అమిరిశెట్టి కొండలరావు, వెంగళశెట్టి కళ్యాణి, కూరాకుల చినబాబు, గుద్దేటి సాయికృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తుకు సహకరించండి

ప్రజాశక్తి-వరికుంటపాడు

రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అది కేవలం చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబు చేతుల్లోనే ఉందని మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, చంద్ర వెంకయ్య అన్నారు. సోమవారం మండలంలోని విరువూరు, ఎస్‌సి కాలనీ, కోటవద్దిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలు అమలు కావాలంటే అది చంద్రబాబు అధికారంలోకొస్తేనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ టిడిపి అభ్యర్థులను గెలిపించి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలకొల్లు విజయభాస్కర్ రెడ్డి, మాలెం రామ్మోహన్ రెడ్డి, గంగవరపు బాబు, మావిలపల్లి తిరుపతిరెడ్డి, మాలెం నారాయణరెడ్డి, కాశిరెడ్డి, షేక్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని 9వ వార్డులో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని గెలిపించాలని కావ్య క్రిష్ణారెడ్డి కుమార్తె సంహిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెతోపాటు కోవూరు వెంకట నారాయణ, పద్మావతి శ్రీదేవి, శీనయ్య, తోట చరణ్, శ్రీకాంత్ మన్సూర్, తోట వెంకయ్య, తోట కృష్ణ, షబానా, పి.పద్మావతి, బత్తెమ్మ, విజయ, టిడిపి, జనసేన, నాయకులు కార్యకర్తలు కలసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ 6 గ్యారెంటీలు, యువతకు ఉపాధి, బిసిలకు రక్షణ, ఆడబిడ్డల నిధి, దీపం, పెన్షన్ల గురించి అవగాహన కల్పించారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఉదయగిరి

వింజమూరు లోని చాకలి వీధిలో 30 కుటుంబాలు పైగా కుటుంబాలు వైసిపి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చేరికతో టిడిపికి బిగ్‌షాక్ ఎదురైంది. ఈ సందర్భంగా వింజమూరు పట్టణ వాసులు మాట్లాడుతూ తామంతా వైసిపి వెంటే ఉంటామని, మా నమ్మకం నువ్వే జగనన్న, మా ఓటు మేకపాటి రాజన్న కే అంటూ భారీ ర్యాలీగా చాకలి బజారుకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం పార్టీలో చేరిన వారికి మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వం రాగానే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని తెలిపారు. అనంతరం విజయ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. జగనన్న ముఖ్యమంత్రి కావలి అంటే నియోజకవర్గంలో ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి అను తనను, ఎంపిగా విజయసాయిరెడ్డిని మెజార్టీతో గెలిపించేందుకు సహకారం అందించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

ఓటు అడిగే నైతిక హక్కు టిడిపికి మాత్రమే ఉందని మాజీ జెడ్‌పి చైర్మన్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.చెంచలబాబు యాదవ్, మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం టిటిడి కళ్యాణ మండపంలో బూత్ ఇన్‌ఛార్జుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు తెలుగు దేశం పార్టీకి మాత్రమే ఉందని ప్రతి బూత్ ఇన్‌ఛార్జులు ప్రతి గడప ఎన్నికల లోపు ఆరుసార్లు అయినా ఓటు అడగాలని కోరారు. ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం టిడిపి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డికి తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిగా పదవి దక్కడంతో వారికి సన్మానం చేసి పలువురు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం పరిశీలకులు చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, వెంకట్ రెడ్డి, సిహెచ్ బయన్న, కాకర్ల సునీల్, కాకర్ల వెంకట్, రియాజ్, ఆనందరావు, గూడూరు వెంకటేశ్వరావు, నల్లిపోగు రాజా, బొత్స నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

18నుంచి నామినేషన్ల పర్వం

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ఈ నెల 18 నుంచి నామినేషన్ల పర్వం కొనసాగుతుందని, దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు కూడా సిద్ధం చేసేలా చర్యలు తీసుకున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని ఆర్వో కార్యాల యంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ నామినేషనుకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేపట్టామన్నారు. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు తీసుకోవడం జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగు తుందన్నారు. ముఖ్యంగా ఈ నామినేషన్ కు సంబంధించిన ప్రత్యేక కౌంటర్ కూడా ఆర్వో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రత్యేకంగా ప్రాంగణంలో నోటీసు బోర్డులు కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజూ నామినేషనుకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో పొందు పరిచేలా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే ఆర్వో కార్యాలయానికి వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. నామినేషన్. అభ్యర్థులు రూ.10 వేలను డిపాజిట్ చేయాలన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు నామినేషన్ ఫీజు రూ. 5 వేలు మాత్రమే అన్నారు. 25వ తేదీ సాయంత్రం మూడు గంటల లోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే పరిగణలోకి తీసుకుంటా మన్నారు. 26వ తేదిన వచ్చిన నామినేషన్లుకు సంబంధించిన స్క్రూట్నీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. 29వ తేది సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్ల విత్‌డ్రా చేసుకోవచ్చన్నారు. అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను నోటీసు బోర్డులో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుం టామన్నారు. నామినేషన్ దాఖలాలు చేసే వారు నామినేషన్ పత్రాల్లో ప్రతిది నమోదు చేయాలే తప్ప ఎక్కడా కూడా ఖాళీగా ఉంచరాదన్నారు. నామి నేషనుకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ప్రాంగణంలో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటీ సెంటర్ లో వాటిని అడిగి తెలుసుకోవచ్చన్నారు. ఈ నామినేషన్ల పర్వం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరిం చాలన్నారు. అనంతరం ఆయన కోవూరు సిఐ జీవీ శ్రీనివాసరావు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్, పలు విషయాలపై చర్చించారు.

మాట్లాడుతున్న జెసి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-విడవలూరు

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం లేగుంటపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుమారు 400 మంది స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధి విధానాలు నచ్చిరోజురోజుకు ప్రజలు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరికలు జరుగుతు న్నాయని తెలిపారు. అదే విధంగా ఎవరు గానీ ఒక్క రూపాయి డబ్బులు గానీ ఆశించకుండా స్వచ్ఛందంగా పార్టీ గెలుపు కోసమే పని చేసే విధంగా పార్టీలో చేరుతున్నారన్నారు.కార్యక్రమంలో ఇంతా మల్లారెడ్డి, గుత్తికొండ సతీష్ రెడ్డి, ఎస్ కిషోర్ సింగ్, సుధీర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-విడవలూరు

జయభారత్ పార్టీ అధ్యక్షుడు మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా నిరంతరం కృషి చేస్తామని కోవూరు జయభారత్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి. సుకుమార్, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న జి. సోమశేఖర్(సాగర్)లు తెలిపారు. కోవూరులో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు, మాజీ జేడీ లక్ష్మీనారాయణ నెల్లూరు పార్లమెంట్, కోవూరు అసెంబ్లీ అభ్యర్థులుగా ప్రకటించడం జరిగిందన్నారు. పార్టీ సిద్ధాంతాలను మేనిఫెస్టోను పూర్తిగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పట్ల వారంతా ఆకర్షితులయ్యేలా తమవంతుగా తగు చొరవ తీసుకుంటా మన్నారు. తమపై నమ్మకం ఉంచి తమ ఇరువురిని ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. వారిచ్చిన సూచనల మేరకు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేసేలా దృష్టి పెడతా మన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

సేవ చేసేందుకొచ్చా..

మాట్లాడుతున్న కోవూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-విడవలూరు

కొడవలూరు మండల పరిధిలోని కమ్మపాళెం గ్రామంలో నాపా వెంకటేశ్వర్లు నాయుడు అధ్యక్షతన సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో అనువనువున ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ కర్పూర హారతులతో ఘనస్వాగ తం పలికారు.. అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో కనీస అవసరాలు సహితం తీర్చలేని దుస్థితి ఈ అధికార ప్రభుత్వందన్నారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒక తల్లిగా నేను అర్థం చేసుకోగలను బిడ్డకు ఉపాధి లేక పడుతున్న బాధను, రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక తప్పకుండ కిసాన్ సెజ్, సుగర్ ఫ్యాక్టరీ లకు సంబంధించి కేంద్రం నుంచి నిధులు తెప్పించి ప్రరిశ్ర మలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారు. అదే విధంగా మే 13న జరగబోయే ఎన్నికలలో కోవూరు ఉమ్మడి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, నెల్లూరు ఎంపిఅభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాపా వెంకటేశ్వర్లు నాయుడు, అరెంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఎదుగుదలకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ

ఇప్పటి వరకు 80వేల ఇళ్లు తిరిగా నని...నిరుపేదల కష్టాలు, బాధలు అన్నీ తెలుసుకున్నానని.. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే...వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా... నెల్లూరు నగరం 51వ డివిజన్ కపాడిపాళెంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటికెళ్లి...2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన టీడీపీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ డివిజన్లో నివసించే ప్రజల ఆర్థిక పరిస్థితి చాలా తక్కువగా ఉందన్నారు. అధిక శాతం చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం గడుపుతుంటారన్నారు. ఇలాంటి ఏరియాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలన్నారు. నెల్లూరులోని మొత్తం 94వేల ఇళ్లలో సుమారు 80వేల ఇళ్ల వరకు ఇంటింటికి తిరిగానని మరో 14 వేల ఇళ్లను తిరగాలని...వాటిని కూడా ఎన్నికల లోపల పూర్తి చేస్తానన్నారు. నిరుపేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాయన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామని... ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకి వేసి...గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి... భారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని నెం.1 మోడల్ సిటీగా చేసి చూపిస్తామని నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు.

వలంటీర్లు రాజీనామాలు

ప్రజాశక్తి-విడవలూరు : పేద ప్రజలకు మద్దతుగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలనే ఆశయంతో కోవూరు నియోజకవర్గం, బుచ్చిరెడ్డిపాలెం మండల ంలోని రెడ్డిపాలెంకు సంబంధించిన 15 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విజయా నికి మద్దతుగా వైసిపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పత్తి వెంకటరమణారెడ్డి, జొన్నవాడ ట్రస్ట్ బోర్డు నెంబర్ కోటంరెడ్డి రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ షేక్ షమీమ్, గంగిరెడ్డి, కత్తి బాలయ్య, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:వైసిపికి చెందిన కార్యకర్తలు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి మళ్లీ వైసిపిలోకి చేర్చుకోవడం విడ్డూరమని మండల టిడిపి నాయకులు, సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్ ఎద్దేవా చేశారు. టిడిపికి చెందిన 90 కుటుంబాలు వైసిపిలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు చేసిన ప్రకటనను చైతన్య కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువాలు కప్పుకొన్న వారంతా ముమ్మాటికీ వైసిపి కార్యకర్తలేనని తెలిపారు. వైసిపి కండువాలు కప్పుకొన్న వారిలో ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉన్నట్లు వైసిపి నాయకులు రుజువు చేయగలరా ? చైతన్య కుమార్ ప్రశ్నించారు. రుజువు చేస్తే తాను సర్పంచ్ పదవికి, టిడిపికి రాజీనామా చేస్తానని, చేయలేకపోతే పదవులకు, వైసిపికి రాజీనామా చేసేందుకు వైసిపికి రాజీనామా చేసేందుకు సిద్ధమేనా ? అంటూ సవాల్ విసిరారు. వైసిపిలో చేరేందుకు ప్రజలు ముందుకు రాకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో వైసిపి కార్యకర్తలకే వైసిపి కండువాలు కప్పి ప్రకటించుకోవడం హాస్యాస్పదమని అపహాస్యం చేశారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైసిపిలో చేరేందుకు ఒక్క టిడిపి కార్యకర్త కూడా సిద్ధంగా లేరని పేర్కొన్నారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని వైసిపి నాయకులకు హితవు చెప్పారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా, కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం, సర్వేపల్లి నియోజకవర్గంలో తమ నాయకులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ముగిసిన సోమిరెడ్డి శకం:కాకాణి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాజకీయ శకం ముగిసిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఇస్కపాలెం గ్రామం నుంచి 90 కుటుంబాలు మంత్రి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తెలు గుదేశం పార్టీ దాదాపుగా ఖాళీ అయిపోయిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి వైసిపిలోకి వలసలు ఉధతమయ్యాయని, ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో తనకు 50 వేలపై చిలుకు మెజారిటీ ఖాయమని గో వర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. టిడిపిని వీడి వైసిపిలో చేరడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్మయానికి గురవుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత సోమిరెడ్డి రాజకీయ సన్యాసం తీసు కోక తప్పదన్నారు. వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలకు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, జెడ్‌పిటిసి శేషమ్మ, వైసిపి నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, ఎంపిటిసి రాయపు శ్రీనివాసులు, ఉప సర్పంచ్ పల్లం లత, ఎంపిటిసి సంధ్యారాణి, కాయల మణి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం: మండలంలోని నిడిగుంట పాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీతో ఆహ్వానించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ కూటమి అభ్యర్థి వరప్రసాద్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కుంచి శ్రీనివాస్ యాదవ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు సంబంధించిన వేతన బకాయిలు చెల్లించాలని, సంక్రాంతి పండుగ కానుక రూ.1000లు అందజేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలోని సూపరిం టిండెంట్‌ను కలిసిన మున్సిపల్ కార్మికులు, యూనియన్ నాయకులు వేతన బకాయిల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ మార్చి నెల వేతనం ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా హెల్త్ అలవెన్స్ జనవరి నెలకి సంబంధించి రూ.4000 లు కోత విధిం చడం దుర్మార్గమన్నారు. వాటిని నేటి వరకు మున్సిపల్ కార్మికులకు అందజేయకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం అందజేసిన సంక్రాంతి కానుక గా వెయ్యి రూపాయలు ఇవ్వాలని జీవో నెంబర్ 12 ఇచ్చి దాదాపు మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు అందజేయలేదన్నారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు క్యాజు వల్ లీవ్స్, పండగ సెలవులు మంజూరు చేస్తూ కమిషనర్ గారు జీవో ఇచ్చిన సక్రమంగా అమలు చేయకుండా , వార్డు సెక్రటరీలు ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కమిషనర్ మాకు ఫోన్ చేసి చెప్తేనే మీకు సెలవులు మంజూరు చేస్తామని, కమిషనర్ ఇచ్చిన జీవోలతో తమకు ఎటువంటి సంబంధం లేదని, వార్డు సెక్రటరీలు పేర్కొనడం ఎంత వరకు న్యాయమన్నారు. కమిషనర్ స్పందించి మున్సిపల్ కార్మికుల బకాయి జీతాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేశ మూర్తి, సునీల్, లోకేష్, శ్రీను, నారాయణమ్మ, వనజ, వెంగమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

వైద్యాధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు

కేర్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్‌ఓ)లకు ఉఎన్ కేర్, పిఎన్ కేర్ , అసంక్రమణ వ్యాధుల నివారణ, బాల్యంలో, కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ప్రజలను ఏ విధంగా చైతన్య పరచాలి, ఆరోగ్య విద్య కౌన్సిలింగ్ ద్వారా తల్లి బిడ్డల ఆరోగ్య పెంపు, యుక్త వయస్సులో, బాల్యంలో సంభవించే వ్యాధుల నివారణలపై నిపుణులైన వైద్యాధికారులు డాక్టర్లుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టరు ఎం.పెంచలయ్య మాట్లడుతూ జిల్లాలోని గర్భవతులు, బాలింతలు, కౌమార దశలోని బాలికలు, ఆరోగ్య అవగాహన, పౌష్టికాహార ప్రాధాన్యత, సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా మాతా శిశుమరణాలను గణణీయంగా తగ్గించవచ్చున్నారు. సిహెచ్‌ఒలు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఆరోగ్య కరమైన జీవన శైలీ కొనసాగించినట్లు అయితే అనేక వ్యాధులను జయించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరు ఈ నవీన్‌రెడ్డి, పి.రవీంద్రనాద్‌రెడ్డి, జి.బాలచంద్రబాబు, ఏ. శ్రీనివాసులు, రాష్ట్ర బృందం డాక్టర వాసవి, శ్రావణి, హాసన్‌కుమార్, గోపికృష్ణ , బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే 5వ తేది వరకు 21 రోజుల పాటు జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సంస్థ నాయకురాలు విమలక్క పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జర్నలిస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. సామాజిక విప్లవకారుడు డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ జయంతి, జార్జి రెడ్డి వర్ధంతి రోజు అయిన ఏప్రిల్ 14న రాపూరు మండలం దానంచర్ల ప్రాంతం నుంచి ఈ యాత్ర ప్రారంభమై శ్రీకాకుళం జిల్లా గొట్టుపాడు గ్రామంలో మే 5వ తేదీన ముగుస్తుందన్నారు. ఈ జనచైతన్య యాత్రలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలని, పలు ప్రజా సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడంలో విఫలయ్యాయని ప్రజలకు తెలియజేస్తూ చైతన్య పరుస్తామన్నారు. రాష్ట్రం విడిపోయి 10 ఏళ్ల గడుస్తున్నా రాష్ట్రానికి రాజధాని నిర్మాణం జరగలేదనాన్రు. కార్పోరేట్ల దోపిడి ప్రయోజనాల కోసం రాజకీయాన్ని వినియోగిం చుకుంటున్నారన్నారు. అధికారాలు, సంపద ఒకరిద్దరూ చేతుల్లో కేంద్రీకతమవుతూ, కార్పోరేట్ల కబంధస్తాల్లో దేశమే బంధీ అవుతుందన్నారు. పాలకుల నిర్వాకం వల్ల నిరుద్యోగం పెరుగుతుందన్నారు. ధరలు పెరుగుతున్నాయని, కంద్ర ప్రభుత్వం ప్రజలపై రూ. 116 లక్షల కోట్ల రుణభారం మోపిందని విమర్శించారు. తాము నిర్వహిస్తున్న యాత్రకు ప్రజలు మద్దతునివ్వమని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కర్నాకుల వీరాంజనేయులు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (ఏపిఆర్‌సిఎస్). అరుణోదయ సంస్థ విమలక్క,, కరీం భాష అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్‌టియు), కష్ణ అరుణోదయ సాంస్కతిక సమాఖ్య (ఏసిఎఫ్), సుజ్ఞానమ్మ (స్త్రీ-విముక్తి) పవర్, సతీష్ పిడిఎస్‌యు (విజంభణ) ఉన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న విమలక్క

పెన్షనర్లను మోసగించొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు

క్వాంటమ్ ఆఫ్ పెన్షన్" తగ్గించి వృద్ధులైన పెన్షనర్లను మోసం చేసే ప్రయత్నం వైసిపి చేస్తుందని, ఆ ప్రయత్నాన్ని ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టాలని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు పాలంకి సుబ్బరాయన్ వెల్లడించాడు. సోమవారం నగరంలోని జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు అనుకూలమైన నాయకులతో మాట్లాడుకోని క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ రిస్టోర్ చేయటానికి అనుమతి ఇవ్వమని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఈ తరహా అనుమతులు కాబట్టి తమ ప్రభుత్వం క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ రిస్టోర్ చేసేందుకు సుముఖంగా ఉన్నా టిడిపి నాయకులు అడ్డుకుంటున్నారని ప్రకటనలు చేసి పెన్షనర్ల ఓట్లు దక్కించుకోవాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పెద్దన గౌడ్ సెక్రటరీ జనరల్ , లక్ష్మి నారాయణ, రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రదాన కార్యదర్శి , మున్నెయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పి.యస్.ఎన్. మూర్తి, వెంకటేశ్వర రావు, మార్పు శెట్టి నారా యణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వి శ్రీనివాసులు, పాల్గోన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

'బుర్రా'ను కలిసిన ఎస్‌సి సెల్ నాయకులు

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవను యర్రారెడ్డిపాలెం వైసిపి ఎస్‌సి సెల్ నాయకులు ఉమ్మడి దాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాదులో ఆదివారం బోడుప్పల్‌లో జరిగిన వైసిపి ఆత్మీయ సమావేశానికి బుర్రా మధుసూదన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి దాసు మధుసూదన్ యాదవ్‌ను కలిసి శాలువా కప్పి సత్కరించారు.

బుర్రాను సన్మానిస్తున్న దృశ్యం

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి ఉలవపాడు : ఉలవపాడు పంచాయతీ పరిధిలోని కొల్లూరుపాడు ఎస్‌సి కాలనీ, బిసి కాలనీలో, హై స్కూల్ సంఘం కాలనీలో కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్, సతీమణి బుర్ర లక్ష్మి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ా ఆమె గడపగడప కు తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి మహిళలకు అందించిన పలు సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఆయన ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మస్తానమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా ,పోతురాజు, ధన కోటి ఉన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

భారత రాజ్యాంగాన్ని పరిక్షిం చుకోవాల్సిన అవసరముందని పలువురు నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాలు మండలంలోని వలేటివారిపాలెం, లింగపాలెం గ్రామాల్లో అంబేద్కర్ యువ జన సంఘం, కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జరిగాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి లింగపాలెంలో ఆ గ్రామ సర్పంచి పారాబత్తిన కొండమ్మ, వలేటివారిపాలెంలో అంబేద్కర్ యువజన సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జరిగిన సభలలో సిపిఎం వలేటివా రిపాలెం మండల బాధ్యులు జీవిబీ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ స్పూర్తితో రాజ్యాంగాన్ని కాపాడు కోవడం కోసం ప్రజలు సన్నద్ధం కావాలని సూ చించారు. కెవిపిఎస్ మండల నాయకులు సాధు చెన్నకేశవులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దార్ల కిషోర్ వై బాల చెన్నయ్య, ఆరేతోటి వేణు, దాసరి మధు,ఆరెతోటి రవి, ఎస్ హరిప్రసాద్, సన్నీ, గోగుల వేణు ,బాల కోటయ్య, బాల చెన్నయ్య ,పి.మహేష్,శెట్టి పల్లి.విజయ్ కుమార్,పి. మధు,మనోజ్ ఉన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం